2023-24 బడ్జెట్‌కు సర్వసభ్య సమావేశం ఆమోదం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి జిల్లా ప్రజా పరిషత్ 2023-24 సవరణ బడ్జెట్ రాబడులు రూ.836,76,78,407లు, ఖర్చులు రూ.811,50,58,340లు గాను, 2024-25 సంవత్సరానికి అంచనా బడ్జెట్‌గా రాబడుల క్రింద రూ.869,01,53,000గాను వ్యయాల క్రింద రూ.828,83,42,000 మిగులు బడ్జెట్‌గా రూ. 40,18,11,000లు ను జిల్లా పరిషత్ సాధరణ సర్వసభ్య సమావేశం అమోదం తెలిపింది. బుధవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ కు సంబంధించి 2023-24 సవరణ బడ్జెట్, 2024-25 అంచనా బడ్జెట్ అమోదం అజెండా అంశంపై చర్చించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన జగనన్న విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ క్రిస్టీనా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నందున, సామాజిక బాధ్యతగా జిల్లా ప్రజా పరిషత్ నిధులను వెచ్చించి 10వ తరగతి విద్యార్థులకు ఈ సంవత్సరం జగనన్న విద్యా జ్యోతి స్టడీ మెటిరియల్ పంపిణీకి సిద్ధం చేయటం జరిగిందన్నారు. 38266 మంది విద్యార్థులకు సుమారుగా రూ.77 లక్షలు వెచ్చించి ఉచితంగా పంపిణీ చేయుటకు మూడు జిల్లాల జిల్లా విద్యా శాఖ అధికారుల ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ప్రజా పరిషత్ నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత కలిగిన 495 పనులకు ఇప్పటి వరకు రూ.25 కోట్లు మంజూరు చేయుట జరిగిందన్నారు. ఇసుక సినరేజ్, మినరల్ సెస్, స్టాంప్ డ్యూటీ సర్ ఛార్జ్, అద్దెలు, లీజులు సుమారు రూ.70 కోట్లు బకాయిలు రావలసియున్నది. సత్వరము నిధుల విడుదల కొరకు ముఖ్యమంత్రిని, గనుల శాఖ మంత్రి ని కలసి, సంబంధిత అధికారుల ద్వారా సమీక్షించటం ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లాలో స్టాంప్ డ్యూటీ సర్ చార్జ్ నిధులు రూ.2.50 కోట్లు విడుదల చేయటం జరిగిందన్నారు. బడ్జెట్‌ను ప్రభుత్వ ఆమోదమునకు పంపటానికి సర్వసభ్యసమావేశం అమోదం తెలుపుతూ తీర్మానించారు. సమావేశంలో శాసనమండలి సభ్యులు లక్ష్మణ రావు, జడ్పీటీలు వివిధ శాఖలకు సంబంధించి తెలియజేసిన అంశాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యాం ప్రసాదు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, కల్పలతా రెడ్డి, శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య, బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ సీహెచ్ శ్రీదర్, జిల్లా పరిషత్ సీఈఓ మోహనరావు, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ళ రేవతి, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తాం

విశాలాంధ్ర-మంగళగిరి : అంగనవాడీలు ఎన్నో ఏళ్ల నుంచి ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ విమర్శించారు. అంగన్‌వాడీలు తమ సమస్యలపై 16 రోజుల నుంచి ఆందోళన చేస్తున్న ప్రభుత్వ మొండి వైఖరిగా వ్యవహరిస్తుందని దీనికి నిరసనగా బుధవారం మంగళగిరిలోని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఇంటిని అంగన్‌వాడీలు ముట్టడిం చారు. అంగన్‌వాడీలకు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభా కర్, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ మద్దతు తెలియ జేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిశీలించామని చెబుతూ ప్రధాన సమస్య అయిన వేతనం, గ్రాట్యుటీ ప్రకటించకుండా కాలయాపన చేస్తుందని విమర్శిం చారు. వారి సమస్యలను పరిష్కరించాలని, పరిష్కరించని పక్షంలో సీఎం క్యాంప్ కార్యాలయాన్ని, అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

భక్తులకు ప్రసాదాలు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శివ ముక్కోటి సందర్భంగా స్థానిక భగీరథ ట్రస్ట్, గంగా భగీరథ సగర సంఘం ఆధ్వర్యంలో బుధవారం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు ప్రసాదాలు పంపిణీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండుగ పర్వదినాల్లో భక్తులకు ప్రసాదాలు, అన్నదా నాలు నిర్వహిస్తారన్నారు. ఈ ఏడాది కూడా శివకోటికి ప్రసాదాలు పంపి ణీ చేశారని, భవిష్యత్తులో ట్రస్ట్ ద్వారా మరిన్ని ఆధ్యాత్మిక సేవా కార్య క్రమాలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం నాయకులు కర్నాటి శివ సత్యనారాయణ, జూట్రు ఏడుకొండలు, ట్రస్ట్ ప్రతినిధులు రెడ్డి రాఘవ, నంద్యాల గోపాలకృష్ణ, దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యు డు అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, వల్లంశెట్టి విజయ్ పాల్గొన్నారు.

ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో బస్సు యాత్ర

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో మొట్టమొదటిసారి ప్రతిష్టాత్మకంగా ముస్లిం ఐక్య వేదిక అధ్వర్యంలో బస్సు యాత్ర జనవరిలో నిర్వహిస్తున్నట్లు ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ అలీ తెలిపారు. బుధ వారం తాడేపల్లి ప్రెస్ క్లబ్‌లో ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కుల, మత రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడటం మనందరి బాధ్యత అన్నారు. మేము సైతం ఆంధ్రప్రదేశ్-అభివృద్ధి కోసం అంటూ బాధ్యత కలిగిన పౌరులుగా మన రాష్ట్ర ప్రజలను చైతన్యపరుస్తూ మేల్కొల్పడమే బస్సు యాత్ర లక్ష్యమని అన్నారు. బస్సు యాత్రలో భాగంగా రాజ్యాంగ హక్కులు, సామజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై ముస్లిం సమాజాన్ని చైతన్యపరుస్తూ కలిసికట్టుగా ముందుకు నడిచే విధంగా ప్రయాణం సాగనుందని తెలిపారు. ముస్లిం మైనారిటీలు రాజకీయంగా అభివృద్ధి చెందితే సామాజికంగా మెరుగుపడుతూ, రాజ్యాంగ హక్కుల సాధన కూడా సాధ్యం అవుతుందని ఖచ్చితంగా ముస్లిం మైనారిటీలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగం కాగలరని అన్నారు. ముస్లిం ఐక్య వేదిక బస్సులో 14 మంది సభ్యులు, ఒక బస్సుతో పాటు రెండు కార్లలో రాష్ట్ర పర్యటన చేయదల్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్ ఖాన్, మౌలా బేగ్, మహమ్మద్ అన్సర్, అబ్దుల్ రెహమాన్, ఇబ్రహీం, అబ్దుల్లా, సలావుద్దీన్, అహ్మద్, సయ్యద్ కాజా, నసీమా సుల్తానా, హాజీ హుస్సేన్, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో తూములు ఏర్పాటు

విశాలాంధ్ర-తాడేపల్లి : చిరావూరు ఎస్సీ కాలనీలో గత ఆరు నెలల క్రితం అధికారులు కట్ట మీదకు వెళ్లేందుకు వీలు లేకుండా ఏడు రోడ్ల తూములు తొలగించారు. రోడ్డు మార్గం లేక ఇబ్బందులు పడుతున్నామని టీడీపీ జనసేన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన టీడీపీ, జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, సామల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో ప్రజలు నడిచేందుకు తూములు వేయించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ అనేక మార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని టీడీపీ జనసేన నాయకులు తమ సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిర్రావూరు గ్రామ టీడీపీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, చిర్రావూరు గ్రామ జనసేన అధ్యక్షులు అంకం కాళీకృష్ణ, పోకల పాములు, మొక్కపాటి రవి, తాడేపల్లి మండల జనసేన ప్రధాన కార్యదర్శి లాల్‌చంద్, పోకల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీఈఏ కాలమానీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-దుగ్గిరాల : జిల్లా ఏపీజీఈఏ అధ్యక్షులు సయ్యద్ చాంద్ భాషా మౌఖిక ఆదేశాల ప్రకారం దుగ్గిరాల ఉపఖజానా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) దుగ్గిరాల తాలూకా యూనిట్ అధ్యక్షులు అందె బాలచంద్రమౌళి ఆధ్వర్యంలో కాలమాని(క్యాలెండర్) ఉపఖజానాధికారి షేక్ మస్తాన్ గుంషావలి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీఈఏ సహాధ్యక్షులు గుంటూరు పూర్ణప్రసాద్, వంకదార సుబ్బారావు, సంయుక్త కార్యదర్శి బొల్లంపల్లి బుజ్జి, ట్రెజరరీ సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం సబ్ ట్రెజరరీ కార్యాలయం, మండల తహశీల్దార్ కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా క్యాలెండర్లు పంపిణీ చేశారు.

అమ్మవారి ఆదాయం రూ.11.5లక్షలు

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో వేంచేసియున్నా శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో బుధవారం దేవస్థానంలో ఉన్న తొమ్మిది హుండీలను తెరచి కానుకలు లెక్కించగా రూ.11,54,240 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహ అధికారి డీసీహెచ్ వెంకటరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దేవాలయంలో ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం కె.వీరాంజనేయులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ గుంటూరు వారి ఆధ్వర్యంలో విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ ట్రస్ట్ రంగనాథ్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో పోరుబాట

విశాలాంధ్ర, తెనాలి : ప్రతినెలా 1వ తేదీన జీతాలు, పిఆర్‌సి, డిఎలు, పి.ఎఫ్, ఎపిజిఎల్ఐ తదితర ఆర్థిక బకాయిల సాధనకై యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోరుబాట కార్యచరణలో భాగంగా బుధవారం స్థానిక సబ్‌ట్రెజరీ కార్యాలయం ఆవరణలో నిరసన ధర్నా జరిగింది. యుటిఎఫ్ ఆర్థిక కార్యదర్శి గయాసుద్దౌలా మాట్లాడుతూ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆర్థికపరమైన అంశాల సాధన కోసం యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన కార్యాచరణలో భాగంగా తెనాలి సబ్‌ట్రెజరీ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేస్తున్నామన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలపై దృష్టి పెట్టకపోతే ఈ కార్యాచరణ మరింత ముందుకు తీసుకువెళ్ళి సమస్యల సాధన అయ్యేవరకు పోరాడతామని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సాంబశివరావు, రాష్ట్ర కౌన్సిలర్ బసవేశ్వరరావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ కుల జనగణన చేయకుంటే బీజేపీకి భంగపాటు తథ్యం : కేసన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఫిబ్రవరిలో జరుగు పార్లమెంటు బడ్జెటు సమావేశాలలోనైన ఓబిసి జనాభా కుల గణన చేయాలని లేనిపక్షంలో 2024లో జరుగబోవు సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి భంగపాటు తథ్యం అని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు హెచ్చరించారు. బుధవారం స్థానిక చుట్టుగుంట బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శంకరరావు మాట్లాడుతూ ఓబీసీల స్థితిగతులు మెరుగుపడాలంటే కులజన గణనే పరిష్కార మార్గమని 2010లో లోకసభలో ప్రతిపక్ష పార్టీ హోదాలో బీజేపీ అధికారంలోనికి వస్తే కులగణన చేపడతామని వాగ్దానం చేసిందని, అధికారం చేపట్టి పది సంవత్సరాలయిన కులగణన చేయకుండా తాత్సారం చేస్తూ కుల గణన వలన కులాల మధ్య విభేదాలు కల్గి, అసమానత్వాలు పెరిగి సమాజం విచ్ఛిన్నమగునని ఆర్ఎస్ఎస్ పెద్దలు తన నిజ స్వరూపాలను తెలియజేయుచూ మత ఛాందస్సు భావాలను వ్యక్తం చేయుచున్నారని అన్నారు. ఇటీవలన ప్రధాని నరేంద్రమోడి మాట్లాడుతూ కులాల ముసుగులో ప్రతిపక్ష పార్టీలు మత విచ్ఛిన్నం చేస్తున్నారని ఓబిసి కుల గణనపై తన మనస్సులోని మాటను చెప్పకనే చెప్పారని, ప్రధానమంత్రి ఓబిసికి చెందిన వాడైనప్పటికి కుల గణన చేపట్టుటకు అయిష్టత చూపెడుతూ వక్ర భాష్యం వల్లే వేస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ సామాజిక అసమానతలు తొలగిపోవాలంటే కుల జనగణన పరిష్కార మార్గమని, అప్పుడు మాత్రమే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. బీసీలంటే బాక్వార్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ ఆఫ్ క్యాస్ట్ అని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కులగణన చేయకుండా కులగణన విషయంలో మొదటినుండి వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్న బీజేపీకి తొత్తుగా మారి బీసీ ప్రజలను మోసం చేస్తున్నాడని విమర్శలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్, కొల్లూరి హనుమంతరావు, కొల్లికొండ వెంకట సుబ్రహ్మణ్యం, తిరుపతి రావు, చింకా కిషోర్, తదిరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలపై దృష్టి సారిస్తాం

విశాలాంధ్ర-మంగళగిరి : చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న మజూరి పెంపు శాతంపై ఉభయ సంఘాలు అంగీకారానికి వచ్చి ఒప్పందం చేసుకున్న విషయం విదితమే. అయితే కొంతమంది మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ నుంచి ఎటువంటి ఒప్పంద పత్రం చేరలేదని చేనేత కార్మికులకు తెలుపగా బుధవారం చేనేత సమన్వయ కమిటీ నాయకులు మాస్టర్ వీవర్స్‌ను కలిసి సమస్యను తెలియజేయగా రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని తెలియజేశారు. మంగళగిరిలో చేనేత కార్మికులకు మజూరీ పెంచాలని నవంబర్ 16వ తేదీన చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ వారికి మెమోరాండం ఇచ్చి ఉభయ సంఘాలు చర్చలు జరిపి నవంబర్ 20వ తేదీ నుంచి ప్రస్తుతం ఇస్తున్న మజూరిపై 15 శాతం పెంచి ఇవ్వాలని మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ వారు ఇరువురి అంగీకారానికి వచ్చి ఒప్పందం చేసుకుని అమలు జరుగుతున్న విషయం విధితమే. అయితే ఈ పరిస్థితుల్లో మాస్టర్ వీవర్స్ అసోసియేషన్‌లో లేని కొంతమంది మాస్టర్ వీవర్స్‌కు అసోసియేషన్ నుంచి ఎటువంటి ఒప్పంద పత్రం చేరలేదని మాస్టర్ వీవర్స్, కార్మికులతో చెప్పగా వారు కార్మికులు సమన్వయ కమిటీ దృష్టికి తెచ్చారు. సమన్వయ కమిటీ నాయకులు మంగళగిరిలోని మాస్టర్ వీవర్స్ దగ్గరకు వెళ్లిఒప్పందం జరిగిన పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా కొంత మంది మాస్టర్ వీవర్స్, చేనేత సమన్వయ కమిటీ చెప్పిన విషయాలను దృష్టిలో ఉంచుకొని రెండు రోజుల్లో తమ అభిప్రాయాన్ని తెలియజేస్తామని చెప్పారు. చేనేత సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ పిల్ల లమ్రి బాలకృష్ణ, సమన్వయ కమిటీ సభ్యులు రామ నాథం పూర్ణచంద్ర రావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, కూంపాటి కోటేశ్వర రావు, జంజనం వెంకట సుబ్బారావు, బత్తూరి మోహన్ రావు, డోగిపర్తి రామారావు, సాదు నరసింహారావు, బత్తులగిరి భీమిశెట్టి బాలతేదేరు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి: ఏఈకి వినతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తాను అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు తగ్గిస్తానని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు 8సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని గుంటూరు తూర్పు బీజేపీ కన్వీనర్ డాక్టర్ ఉమా శంకర్ విమర్శించారు. పెంచిన కరెంటు బిల్లుల ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా స్థానిక నాజ్ సెంటర్‌లో డాక్టర్ ఉమా శంకర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్రకుమార్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ వంద యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పెంచిన విద్యుత్ ఛార్జీల వల్ల సామాన్యులపై భారంపడి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నయవంచన చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే విద్యుత్‌పై యూనిట్‌కు సుమారు రూ.8వసూలు చేసి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని ధ్వజమెత్తారు. పరీక్షల సమయంలో ఆటాడుకుందాం ఆంధ్ర అంటూ పేద విద్యార్థుల జీవితాలతో జగన్ ఆటాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. తూర్పు అసెంబ్లీ కో-కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ మాట్లాడుతూ తూర్పు అసెంబ్లీలోని ప్రజలు గతంలో లిబర్టీ ఎదురుగా ఉండే కరెంట్ ఆఫీసులో కరెంట్ బిల్లులు కట్టే సౌకర్యం ఉండేదని, కానీ ఇప్పుడు కరెంట్ బిల్లు కట్టాలంటే నల్లచెరువు దాకా వెళ్లి కరెంట్ బిల్లులు కట్టడం అనేది చాలా ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు. కరెంట్ బిల్లులు కట్టే కేంద్రాన్ని లిబర్టి సెంటర్ వద్ద కల్పించాలని విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్‌కి వినతిపత్రం ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చరక కుమార్ గౌడ్, జిల్లా కార్యదర్శి కత్తి మేరీ సరోజిని, పోతురాజు వెంకటేశ్వర్లు, మైలా హరికృష్ణ, కామేపల్లి వెంకటేశ్వర్లు, మోతే శేషగిరిరావు, వీరేంద్ర కుమార్, సురేష్ జైన్, లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీ భవాని, యశ్వంత్, నాగమోహన్, ఈశ్వర్ గౌడ్, అబ్దుల్ హుద్దూస్, షేక్ గౌస్ మీరా, సాంబశివరావు, భాష, అంకాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సిబార్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర-పెదకాకాని : స్థానిక తక్కెళ్ళపాడు సిబార్ దంత వైద్య కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ కె.బాబ్జీ హాజరై పట్టభద్రులకు పట్టాలు అందజేశారు. కళాశాల డీన్ డాక్టర్ ఎల్.కృష్ణ ప్రసాద్ కళాశాల సాధించిన ప్రగతిని, కార్యక్రమాలను వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బీవీ రమణారెడ్డి పట్టభద్రులందరితో 'హిప్పోక్రటిక్ ఓత్' చదివి ప్రమాణం చేయించారు. అనంతరం డాక్టర్ కె.బాబ్జీ ప్రసంగిస్తూ సిబార్ దంత వైద్య కళాశాల అత్యంత ప్రమాణాలతో, అత్యున్నత విలువలతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని కొనియాడారు. సిబార్ దంత కళాశాల చేస్తున్న ఉచిత దంత వైద్య సేవలను ప్రశంసించారు. వివిధ విభాగాలలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఐదు బంగారు పతకాలు సాధించిన డాక్టర్ తాడిపర్తి శ్రావ్యను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు డాక్టర్ ఎల్.సుబ్బారావు, డైరెక్టర్ డాక్టర్ టి.కృష్ణమోహన్, వైస్ డీన్ డాక్టర్ ఎం.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో ప్రకృతి వనరుల దోపిడీ : ధూళిపాళ్ళ

విశాలాంధ్ర-పొన్నూరు: వైసీపీ ప్రభుత్వంలో గ్రావెల్ మాఫియాయదేచ్చగా కొనసాగటంతో పాటు దోపిడీ కార్యక్రమానికి ప్రత్యక్ష నిదర్శనమని, ఏళ్ళ తరబడి కాపాడుకుంటూ వస్తున్న ఖనిజ సంపదను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సహకారంతో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు కిలారు వెంకట రోశయ్య దోచేశారని టిడిపి సీనియర్ నేత, పొన్నూరు మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ దుయ్యబట్టారు. ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ చేపట్టిన ప్రజాపోరు యాత్ర రెండవరోజు చేబ్రోలు మండలం వీరానాయకునిపాలెంలో కొనసాగింది. సైజు ఈ కార్యక్రమానికి కొండపి ఎమ్మెల్యే డోలాబాలవీరాంజనేయస్వామి, పత్తిపాడు నియోజక ఇంచార్జ్ బి రామాంజనేయులు, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ నజీర్ అహ్మద్ తదితర నేతలు తమ సంఘీభావం ప్రకటించి పాదయాత్రలో పాల్గొన్నారు. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రూ.2200 కోట్ల విలువైన గ్రావెల్ ను గత నాలుగున్నరేళ్ళలో దోచారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య భాగస్వామ్యంతో గ్రావెల్ దోపిడీ యదేచ్చగా సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు వందల ఎకరాల్లో సుమారు 125 కోట్ల టన్నుల గ్రావెల్ ను గత నాలుగున్నర ఏళ్లలో అధికారంతో దోచేశారని తెలియజేశారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలపై ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు అర్జీలు పెట్టినా, బాధిత గ్రామ ప్రజలు పోరాటాలు చేసినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని తెలిపారు. దీనికి అసలు కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీస్సులు ఉండటమేనని నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చర్యలు కప్పం కట్టించుకోవడానికి తప్ప నియోజకవర్గంలో గ్రావెల్ మాఫియాను ఆదుపు చేయదానికి కాదని తెలియజేశారు. పర్యావరణ అనుమతులు లేకుండా అడ్డగోలుగా గ్రావెల్ తవ్వేశారని నరేంద్ర కుమార్ తెలిపారు. ఐదు క్వారీల లీజుల్లో మాత్రమే పర్యావరణ అనుమతులు తీసుకున్నప్పటికీ అన్ని క్వారీలలో నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా గ్రావెల్ తవ్వేశారని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు : గ్రంథాలయాలకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలని అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో గ్రంథాలయాలు ప్రభుత్వ నిరాధరణకు గురవుతున్నాయని అన్నారు. స్వాతంత్రోద్యమకాలంలో అందులో అంతర్భాగంగా గ్రంథాలయ ఉద్యమం మహోన్నతంగా నడిచిందని గుర్తుచేశారు. ఆ స్ఫూర్తిని నేటి ప్రభుత్వాలు కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. విశాలాంధ్ర పుస్తక మహోత్సవంలో భాగంగా పుస్తక ప్రాంగణంలో 'ప్రభుత్వ నిరాదరణలో గ్రంథాలయాలు' అనే అంశంపై అరసం జిల్లా అధ్యక్షులు చెరుకుమల్లి సింగారావు అధ్యక్షతన సభ జరిగింది. నవ్యాంధ్ర రచయితల సంఘం నేత జమదగ్ని పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. గ్రంథాలయాలకు వచ్చే సెస్సును ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికే వెచ్చించాలని శివప్రసాద్ అన్నారు. అనంతరం గ్రంథాలయాలకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించాలని సభ తీర్మానం చేసింది. ఈ సభలో అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి శరత్, సీహెచ్ సుశీల, బి.రవి తదితరులు పాల్గొన్నారు.

పీజీ సెట్ స్పాట్ అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏపీ పీజీ సెట్-2023 ప్రవేశాలకు సంబంధించి స్పాట్ అడ్మిషన్లను నిర్వహిస్తున్నట్లు పీజీ ప్రవేశాల సంచాలకులు డాక్టర్ జి.అనిత తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ, ఎంఈడి, ఎంపీఈడి కోర్సులలో ప్రవేశాలు ఉంటాయని ఆమె వెల్లడించారు. ఈ నెల 29వ తేదీలోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎంఏ, ఎంకామ్ ఎంఈడీ కోర్సులు ఆర్ట్స్ కళాశాలకు, ఎంపీ ఈడీ కోర్సు ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలకు, ఎంఎస్సీ కోర్సులు సైన్స్ కళాశాల కిందకు వస్తాయని తెలిపారు.

వైద్య సేవలు సద్వినియోగపరచుకోవాలి: డా॥చందన

విశాలాంధ్ర-గుంటూరు : అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ గుంటూరు వారి సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక అశోక్ నగర్‌లో ఉచిత క్యాన్సర్ అవగాహన పరీక్ష శిబిరంను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ అశోక్ నగర్ శాఖ కార్యదర్శి ఆకిటి రామచంద్రుడు అధ్యక్షత వహించగా ప్రజానాట్యమండలి జాతీయ కార్యదర్శి గని పాల్గొని ప్రజలను చైతన్యపరిచే విధంగా అభ్యుదయ గేయాలు ఆలపించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేముల చందన ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ అవగాహనతో, ముందు జాగ్రత్త చర్యలతో క్యాన్సర్ వ్యాధిని అరికట్టవచ్చని అన్నారు. మంచి ఆహారపు అలవాట్లు, ప్రతి రోజు వ్యాయామంతో క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపైన పోరాటంలో మాత్రమే గాక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేస్తూ మరింత చేరువవుతున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు చేరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ వైద్యశాలలకు అధిక నిధులు కేటాయిస్తూ మరింత పటిష్టపరచాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కోలా స్వాతి, గుంటూరు నగర కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటాయని అన్నారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న వైద్య సేవలను పేద, మధ్య తరగతి ప్రజలకు అందిస్తున్న అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ వారికి మహిళ సమాఖ్య తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతులైన నాడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, అశోక్ నగర్ శాఖ ఏఐవైఎఫ్ నాయకులు బొద్దుపల్లి విజయ్, ఆకిటి అనిల్ కుమార్, గోపి, శివ, మాదగోని శ్రీనివాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : గణపతి నగర్లోని ఇందిరా నగర్ డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో బుధవారం ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. అనంతరం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా రూపొందించిన ఆరోగ్యశ్రీ బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలని దృఢమైన సంకల్పంతో ఆరోగ్యశ్రీకి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారన్నారు. ప్రతి పేద కుటుంబం వైద్యానికి దూరంగా ఉండే పరిస్థితులు రాకూడదని ఆరోగ్యశ్రీ కింద వైద్య ఖర్చులకు రూ.5 లక్షలు ఉన్న దానిని రూ.25 లక్షలకు పెంచారన్నారు. 3257 చికిత్సలను 2285 ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలలో పొందవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంకు ఇస్తున్న ప్రాధాన్యత దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్, మార్కండేయ కాలనీ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పి.అనూష, డాక్టర్ ప్రియాంక, వైసీపీ పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, ఆరోగ్యశ్రీ నియోజకవర్గ టీం లీడర్ శెట్టి బాలస్వామి, హెల్త్ సెంటర్ సూపర్‌వైజర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర, తెనాలి : రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలమైనందున రాష్ట్రంలోని శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు అందరికీ అర్జీలు ఇవ్వాలని రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం దీక్షా శిబిరం నుంచి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ప్రదర్శనగా స్థానిక శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ర్యాలీగా కార్యాలయం వద్దకు వెళ్ళారు. ఎమ్మెల్యేను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆయన స్పందిస్తూ తన మద్దతు ఎల్ల ప్పుడూ ఉంటుందని, అంగన్వాడీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని, మీరు ఇచ్చిన అర్జీ ముఖ్యమంత్రికి ఇస్తానని చెప్పారు. అంగన్వాడీల పట్ల నాకు ఎల్లప్పుడూ సానుభూతి వుందని మీరంతా నా నియోజకవర్గ ప్రజలని, నావారని మాట్లాడారు. మీ కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకాలు కల్పించవద్దని పోలీసులకు చెప్పానన్నారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. మాకు న్యాయం జరిగేటట్లు చేయమని కోరారు.

రెండో రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర, తెనాలి : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. బుధ వారం తెనాలి మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని, మోకాళ్ళ మీద నిలబడి తమ నిరసన తెలియజేశారు. యూనియన్ కార్యదర్శి మంగళగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అసెంబ్లీలో బయట ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు పెద్ద తేడా ఏమీ లేదని వారిని పర్మినెంట్ చేయాలని, చేయని పక్షంలో నేను అధికారంలోకి వస్తే చేస్తానని ఆ రోజు హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచిన హామీ అమలు చేయలేదని గుర్తు చేస్తూ, ఇప్పటికైనా అమలు చేయమని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపుదల చేసి కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సిఐటియు నాయకులు హుస్సేన్ వలి మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ భాగం కార్మికులకు రిస్కులవరన్స్ ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని స్కిల్ సెమిస్కిల్ అమలు చేయాలని చెప్పారు. వన విభాగం కార్మికులు డ్రైవర్స్ వారందరికీ హెల్త్ అలవెన్స్ వర్తింపజేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో యూనియన్ నాయకులు విజయలక్ష్మి, నాగరాజు, వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, చంటి, పద్మ, రామయ్య, ముత్యాల పద్మావతి ప్రజా సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SATISH PANDLAPATI** (Old Name), S/o. **PANDLAPATI NARASIMHA RAO**, R/o. Flat No. 304, Vangala Apartments, 1st Line, Koritipadu, Guntur, Guntur District - 522007, Andhra Pradesh, India, have changed my name to **SATISH KUMAR PANDLAPATI**. Hereafter my name is known as **SATISH KUMAR PANDLAPATI**.

LOSS OF PASSPORT

I, MUNDRU VIJAY KUMAR, S/o. Mundru Srinivasa Rao, R/o. Door No.3-66/1, Kalamadugu (Vil), Jannaram (Md), Adilabad Dist., Telangana State. I, lost my Original Passport **No.M0654699** on **05-08-2014** issued by passport office Hyderabad, on **dt:22-12-2023** while I was travelling from Brudavan Gardens, Guntur to S.V.N. Colony, Guntur . If any body found it please inform me **Cell:9059539150**

IN THE COURT OF II ADDL DISTRICT AND SESSIONS JUDGE CUM II ADDL FAMILY COURT, MEDCHAL AT MEDCHAL
In
OP No 384 OF 2022

Between:
Annam Kiran
S/o Annam Raghava Rao,
Age: 34 Years, Occ: Private Employee,
R/O F No 5403, Panchavati Apartments,
Pragathi Nagar, Bachupally, Nizampet
... **Petitioner**

And
Garikapati Pavani Kumari
D/O G Vijaya Anandarao,
Age: 29 Years, Occ: Software Engineer,
R/O 24/4-29, Kannavari thota, 1st line extension, Moodu Bommala Centre, Collectorate Road, Guntur - 522004
... **Respondent**

Take notice that the above named petitioner has filed petition U/Sec 10(1)(x) of Indian **Divorce Act, 1869** for divorce. The II Addl District And Sessions Judge Cum II Addl Family Court Judge, Medchal ordered substituteservice by way of paper publication against you, the said matter stands posted to **11.01.2024** for your appearance, Please make it convenient to appear before the Hon'ble Court on the above said date at **10.30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence.

// By Order of the Hon'ble Court //

M/s B. ANNAPURNA, ADVOCATE
Hyderabad
cell : 9177540666

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్లలో బుధవారం సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక చెరువు కట్ట సెంటర్‌లో సీపీఐ జెండా ఆవిష్కరణ జరిగింది. సీపీఐ నాయకులు, కార్యకర్తలు సీపీఐ జిందాబాద్, మార్క్సిజం, లెనినిజం వర్ధిలాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజల అభ్యున్నతి కోసం సీపీఐ అహర్నిశలు పోరాడుతుందని అన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలను సమీకరించి ఉద్యమిస్తుందని అన్నారు. ప్రజాసమస్యలపై ఉద్యమిస్తున్న సీపీఐని ప్రజలు ఆదరించాలని కోరారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, మండల నాయకులు ముప్పూరి మధుసూదనరావు, బందెల జేమ్స్, బత్తుల వెంకయ్య, పిడెం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా అమ్మవారి పడిపూజ

విశాలాంధ్ర-దుర్గి : పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం నిదానంపాడులో కొలువై ఉన్న మహాశక్తి పీఠం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి(అడిగొప్పల అమ్మవారు) దేవస్థానం వద్ద ఈ నెల 31వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు శ్రీ అమ్మవారి పడిపూజ, మండల దీక్ష విరమణ కార్యక్రమం కనుల పండువగా జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకాలు, పడిపూజ మహోత్సవం, డప్పు శ్రీను భజనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కావున భక్తులు, మాలధారణ స్వాములు అందరూ అమ్మవారి భజనలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకుపాత్రులు కాగలరని ఆశిస్తున్నామన్నారు.

రంగా కాంస్య విగ్రహం ఏర్పాటుకు వినతి

విశాలాంధ్ర-వినుకొండ: వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతి సందర్భంగా బుధవారం వినుకొండ నియోజకవర్గం కాపు సంక్షేమ సేన తరపున రానున్న టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో రంగా కాంస్య విగ్రహం కోసం వినుకొండ పట్టణంలో స్థలం కేటాయించాలని, రంగా విగ్రహం ఏర్పాటుకు పూర్తి అనుమతులకు సహకరించాలని మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఆయన స్థల కేటాయింపు, విగ్రహం ఏర్పాటుకు మాకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారన్నారని కాపు సంక్షేమ సేన అధ్యక్షులు లాయర్ నక్క రమణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు నారి శెట్టి మహేష్, అడపాల అనిల్, ప్రధాన కార్యదర్శి యాదల వెంకటేష్, శంకరరావు, అంకారావు, వినుకొండ మండల అధ్యక్షులు రావెళ్ల బ్రహ్మం, నూజెండ్ల మండల అధ్యక్షులు రాజబాబు, కాపు నాయకులు పాల్గొన్నారు.

16వ రోజుకు అంగన్వాడిల సమ్మె

విశాలాంధ్ర-వినుకొండ: అంగన్వాడిల సమ్మె బుధవారానికి 16 రోజుకు చేరింది. దీక్షలో వినుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ కె నాయుడు పాల్గొని వారికి సంఘీభావాన్ని తెలియజేశారు. అంగన్వాడి కార్యకర్తలు కోరిన డిమాండ్లను వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన

విశాలాంధ్ర- కారంపూడి: మండలంలోని చినకొదమగుండ్ల గ్రామంలో ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని తహశీల్దార్ జి శ్రీనివాస్ బుధవారం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జనవరి 10వ తేది లోపు అన్ని గ్రామాలలోని ప్రజలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పించి తెల్ల కాగితంతో డమ్మీ ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. ఎన్నిక సమయంలో ఓటరు వేసిన ఓటును వివిప్యాటు నందు స్లిప్‌ను చూసుకొని సంతృప్తి చెందవచ్చన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అపోహలను తొలగించేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. చినకొదమగుండ్లలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అజయ్‌ప్రతాప్ సింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెడ్డా కోటిరెడ్డి, డిఎల్‌డివో గబ్రునాయక్, ఎంపిడివో జి శ్రీనివాసరెడి, ఈవోఆర్డీ సత్యప్రసాద్, సెక్టార్ అధికారి వెంకటేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన



విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని కోరారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు 16వ రోజు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి లక్ష్మీనరసింహ, జ్యోతి రాణి, సామ్రాజ్యం, స్రవంతి తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

మంత్రి నివాసం ముట్టడికి అంగన్‌వాడీల యత్నం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : అంగన్‌వాడీలు తమ సమ్మెను ఉధృతం చేశారు. బుధవారం భారీ నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు గృహాన్ని ముట్టడించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్ర ప్రయత్నం చేశారు. తాలూకా సెంటర్‌లోని దీక్ష శిబిరం నుంచి పార్క్ ప్రాంతంలోని మంత్రి గృహానికి కార్యకర్తలు, టీచర్‌లు నినాదాలు చేసుకొంటూ బయలుదేరారు. బై పాస్ రోడ్‌లోని కేరళ హోటల్ వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలను పోలీస్‌లు అడ్డుకున్నారు. ఈ సమయంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అంగన్‌వాడీలు-పోలీసుల మధ్య తోపులాట, స్వల్ప ఉద్రిక్తత ఏర్పడటం వల్ల అంగన్‌వాడీలకు మద్దతు ఇస్తున్న నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

ఎమ్మెల్యే ఇంటి ముందు అంగన్వాడీల ఆందోళన

- ఎమ్మెల్యే, అనుచరుల దాడి
- మాట తప్పిన సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు

విశాలాంధ్ర-వినుకొండ: సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేపట్టిన సమ్మె బుధవారం 16వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందించే కార్యక్రమానికి పిలుపునివ్వగా ఏఐటియుసి జిల్లా కోశాధికారి ప్రసన్న కుమారి, శారమ్మలు ఏఐటియుసి సిఐటియు నాయకులు కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అంగన్వాడీల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న వ్యతిరేక విధానాన్ని ఎండగడుతూ నినాదాలు చేశారు. అనంతరం స్థానిక కొత్తపేటలోని లాయర్ స్ట్రీట్‌లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు ఇంటి వద్దకు చేరుకున్నారు. వినుకొండ సిఐ ఎస్.సాంబశివరావు ఆధ్వ ర్యంలో పోలీసు బలగాలు ఎమ్మెల్యే ఇంటి వద్ద మొహరించారు. ఎమ్మెల్యే ఇంటి ముఖద్వారం వద్ద పోలీసులు బారికేడ్ ఏర్పాటుచేసి అంగన్వాడీలను అడ్డుకున్నారు. దీనితో అంగన్వాడీలు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. మధ్యాహ్నం 1 గంట నుండి 3 గంటల వరకు ఎర్రటి ఎండలో ఆందోళన చేస్తున్న అంగన్వాడి మహిళల పట్ల కనికరం చూపలేదు. ఎమ్మెల్యే పిఎకి వినతిపత్రం ఇచ్చి వెళ్లాలంటూ పోలీసులు తెలపడంతో అందుకు అంగన్వాడీలు నిరాకరించారు. ఎమ్మెల్యే రావాలి అంటూ నినాదాలు చేశారు. కొద్దిసేపటికి పోలీసులు, సిఐటియు, ఏఐటియుసి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయ కులు చర్చ అనంతరం ఎమ్మెల్యే ఇంటికి వినతి పత్రాన్ని అందించేందుకు పోలీసులు అనుమతించారు. నాయకు లతో పాటు అంగన్వాడి క్లస్టర్లు నాయకులు సభ్యులు కలిసి ఎమ్మెల్యే ఇంటి వద్దకు వెళుతుండగా అంతలో అకస్మాత్తుగా ఎమ్మెల్యే అక్కడకు చేరుకున్నారు. అంగ న్వాడీలపై ఎమ్మెల్యే, అనుచరులు దాడి.. ఏఐటియుసి, సిఐటియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ నాయకులు సమక్షంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి ఏ.ఎల్ ప్రసన్న కుమారి అంగన్వాడీల సమస్యలను ఎమ్మెల్యేకి విన్నవిస్తూ పక్కనే ఉన్న సిఐటియు నాయకులు కే హనుమంత్ రెడ్డిని వివరించాలని ఆమె కోరడంతో మీరే ఎమ్మెల్యేకి చెప్పండి అని మాట్లాడుతున్న క్రమంలో ఒక్కసారిగా ఎమ్మెల్యే వారి పట్ల దురుసుగా వ్యవహరించి దుర్భాషలాడారు. సిఐటియు జిల్లా అధ్య క్షులు కే హనుమంత్ రెడ్డిపై ఆగ్రహిస్తూ అసభ్యంగా దూషించారు. ఇదేమిటని ప్రశ్నిస్తున్న హనుమంతు రెడ్డిపై ఎమ్మెల్యే, అతని అనుచరులు దాడి చేయబోయారు. పోలీ సులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించి అడ్డువచ్చిన ఏఐటీయూసీ నాయకులు మారుతి వరప్రసాద్, బూదాల శ్రీనివా సరావులను అంగన్వాడీలను నెట్టివేస్తూ హను మంత్ రెడ్డిని కింద పడే విధంగా నెట్టారు. ఎమ్మెల్యే అనుచరులు దూషిస్తూ దాడి చేయబోగా అంగన్వాడీలు హనుమంత్ రెడ్డిని చుట్టుముట్టి అడ్డుకున్నారు. ఈ క్రమంలో అడ్డువచ్చిన అంగన్వాడీ కార్యకర్త ఎలిజిబెత్ ను గొంతు పట్టుకుని నెట్టగా అడ్డువచ్చిన మరో అంగన్వాడి హెల్పర్ కరిమున్నిపై దాడి చేయడంతో చేతికి బలమైన గాయం తగిలింది. దీంతో అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. దాడిలో గాయపడ్డ అంగన్వాడి మహిళలు రోదించారు. అంగన్వాడీలను నోటికొచ్చినట్లు అసభ్య పదజాలంతో ఎమ్మెల్యేతో పాటు ఆయన అనుచరులు బూతు పదాలతో దుర్భాషలాడారు. రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు శాంతియుతంగా ర్యాలీగా వచ్చి ఎమ్మెల్యేకి వినతి పత్రం అందించేందుకు వచ్చిన అంగన్వాడీల పట్ల వైసీపీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు అనుచరులు దురుసుగా వ్యవహరించడాన్ని ప్రజలు తప్పుపట్టారు. సమస్యల పట్ల ఇస్తున్న వినతి పత్రాన్ని తీసుకోవలసిన ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు అతను అనుచరులు చేసిన దాడి దుర్మార్గమని అంగన్వాడి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించి ఎమ్మెల్యే ఇంటి వద్ద ముందుగానే భారీ గేట్స్ పెట్టి అంగన్వాడీలను అడ్డుకోటమే కాక, వైసిపి ఎమ్మెల్యే అనుచరులు అంగన్వాడీల పై చేస్తున్న దాడిని అడ్డుకోకుండా, ప్రశ్నించిన సిఐటియు, ఏఐటియుసి నాయకులను, అంగన్వాడి యూనియన్ నాయకులను పోలీసులు నెట్టివేయడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

అంగన్వాడీలపై ఎమ్మెల్యే దాడి దుర్మార్గం..

అంగన్వాడీల సమస్యల పట్ల వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, సిఐటియు నాయకులపై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు దాడి చేయించడం అత్యంత హేయమైన చర్య అని అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి ఏఎల్ ప్రసన్నకుమారి, ఏఐటియుసి నాయకులు సారమ్మలు తీవ్రంగా ఖండించారు. వినతి పత్రం తీసుకోవాల్సిన ఎమ్మెల్యే అసభ్య పదజాలంతో దూషించి దురుసుగా ప్రవర్తించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అనుచరులు చేసిన దాడిలో ఎలిజిబెత్, కరీమున్ని గాయపడ్డారని తెలిపారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి అంగన్వాడీల పట్ల దురుసుగా వ్యవహరించడం అని వారు ఖండించారు. మహిళ గొంతు పట్టుకోవడమే కాక, మరో మహిళపై దాడి చేయటం, నాయకులు పై దాడికి ప్రయత్నం చేయటం దుర్మార్గం అన్నారు. అంగన్వాడీల పట్ల వ్యవహరించిన తీరును పై స్థాయికి తీసుకువెళ్లి, అంగన్వాడీల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

విన్నవిస్తే దాడి చేస్తారా..

అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ఎమ్మెల్యేకి విన్నవిస్తుండగా దురుసుగా వ్యవహరిస్తూ అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పట్టం దుర్మార్గమని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే. హనుమంత్ రెడ్డి, బొంకూరి వెంకటేశ్వర్లు ఏఐటియుసి నాయకులు బూదాల శ్రీను లు ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా, సమస్యలు విన్నవించే హక్కు లేదా అంటూ ప్రశ్నించారు. సమస్యలు తెలిపేందుకు వెళ్లిన సిఐటియు నాయకులు హనుమంత్ రెడ్డి పై దాడి ప్రయత్నం చేయడం దారుణం అన్నారు. హుందాగా వ్యవహరించాల్సిన ఎమ్మెల్యే దురుసుగా వ్యవహరించడంపై వారు తప్పుపట్టారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు, అతని అనుచరులు అంగన్వాడీలపై, యూనియన్ నాయకులపై చేసిన దాడిని ప్రజాసామికవాదులు, ప్రతి ఒక్కరు ఖండించాలని వారు కోరారు. కార్యక్రమంలో గంగినేని పద్మ, నాగజ్యోతి, ఉమా శంకరీ, రాజేశ్వరి, షేక్ మున్ని, గాయత్రి, ఏసు మాణిక్యం, కృష్ణకుమారి, శ్రీదేవి సుమారు 400 మంది అంగన్వాడీలు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఏ చట్టం తెచ్చినా... ప్రధాన లక్ష్యం దోపిడీకే

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని వ్యవస్థలను నాశనం చేసి దోపిడీకి పాల్పడుతున్నారని, ఏ చట్టం తెచ్చిన, ఏ చట్టంలో మార్పులు తెచ్చిన ప్రధాన లక్ష్యం దోపిడీనే అని మాజీ మంత్రి, టీడీపీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణం రఘురాం నగరంలోని కన్నా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల అసైన్మెంట్ ల్యాండ్‌లో మార్పులు తెచ్చి పేద ప్రజల అసైన్డ్ భూములను కొట్టేసారని, అది చాలక ఈ రాష్ట్రంలో ఉన్న భూములన్నీ కూడా తమ పార్టీ నాయకుల చేతుల్లో ఉండాలనే ప్రధాన ఉద్దేశంతో రెవిన్యూ చట్టాన్ని మార్చారని అన్నారు. వైసీపీ కండువా కప్పుకునే వారిపై పోలీసు కేసులు ఎత్తివేస్తానని బెదిరిస్తున్నారని, భూ వివాదాలను సృష్టించి మా పార్టీలో చేరకపోతే మీ భూముల్ని లాక్కుంటామని, మా పేర్లు మీద రాసేసుకుంటామన్న ప్రధాన ఉద్దేశంతోనే రెవిన్యూ చట్టాలను తీసుకొచ్చారని అన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్‌లో అసలు ఓనర్‌కి హక్కులు కల్పించే రిజిస్ట్రేషన్ పత్రం ఇవ్వకుండా డాక్యుమెంటు మా దగ్గరే ఉంటుంది అవసరమైతే డౌన్ లోడ్ చేసుకోండని అధికారులు చెబుతున్నారని వివరించారు. జిల్లాస్థాయిలో సివిల్ కోర్టులతో సంబంధం లేకుండా వాటినన్నిటినీ ఆర్డీవో స్థాయికి అప్పజెప్పి ఈ రాష్ట్రంలోని రైతుల భూములు అన్ని తమ నాయకుల చేతుల్లోకి వెళ్లే విధంగా ఆలోచన చేస్తున్నారని అన్నారు.

అణగారిన ప్రజలకు బాసటగా సీపీఐ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: భారత కమ్యూనిస్టు పార్టీ శ్రామికుల హక్కులకోసం, వారి వేతనాల కోసం, ఉద్యోగ భద్రత ,సామజిక బద్రత కోసం పోరాడి అనేక విజయాలను సాధించిందని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ చెప్పారు. 99వ భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బుధవారం చిలకలూరిపేట మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో సిపిఐ జెండాను ఆవిష్కరించి అమర జీవి చంద్ర రాజేశ్వరరావు విగ్రహానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. నాదెండ్ల మండలం ఎండుగుంపాలెం గ్రామంలో సిపిఐ జెండాను గ్రామ సీపీఐ సీనియర్ సభ్యులు నందిగం సుబ్బారావు ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ రైతు సంఘల ద్వారా దున్నేవాడికి భూమి న్యాయమైన ధరల కోసం పోరాటం చేపట్టిందన్నారు. ప్రతి నిత్యం సమస్యలపై చురుగ్గా వ్యవహరిస్తు తన దైన ముద్ర వేసి ప్రజాదరణ పొందిందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన అనేక పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు, మహిళా, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి అంగన్‌వాడీలు యత్నం

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రతిపక్ష నేత హోదాలో అంగన్‌వాడీలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కనీస వేతనాలు, గ్రాట్యుటీ తదితర సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ, ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 16వ రోజుకు చేరుకుంది. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో గాంధీ పార్క్ వద్ద గల సమ్మె శిబిరం నుంచి అంగన్‌వాడీలు ర్యాలీగా ఎమ్మెల్యే ఇంటికి బయలుదేరారు. ర్యాలీ ఆద్యంతం దిక్కులు పిక్కటిల్లేలా అంగన్‌వాడీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు శివుని బొమ్మ సెంటర్లో అంగన్వాడీలను అడ్డుకొని శాంతియుతంగా ధర్నా చౌక్‌లో ధర్నా చేసుకోవాలని సూచించారు. యూనియన్ నాయకులు జోక్యం చేసుకొని తమ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించి తీరుతామని వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పరిస్థితి చూసుకోవాలని పోలీసు సిబ్బందిని హెచ్చరిస్తూ ముందుకు సాగారు. మల్లమ్మ సెంటర్ నుంచి గుంటూరు రోడ్డు వైపు ఎమ్మెల్యే ఇంటికి వెళ్తున్న అంగన్వాడీలను అడ్డుకోవడంతో పోలీసులకు యూనియన్ నాయకులకు తీవ్రవాదం వాగ్వివాదం చోటుచేసుకుంది. ఎట్టకేలకు వెనక్కి తగ్గిన పోలీసులు యూనియన్ నాయకులు కొంతమందిని ఎమ్మెల్యేని కలిసేందుకు అనుమతి ఇచ్చారు. నివాసంలో ఎమ్మెల్యే లేకపోవడంతో గుంటూరు రోడ్‌లోని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నివాసం(సుస్మిత ఆర్థో హాస్పిటల్) గుమ్మానికి వినతిపత్రం కట్టారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి హెల్డా ఫ్లారిన్స్‌లు ప్రసంగించారు. అనంతరం సమ్మె శిబిరం వద్దకు వెళ్లి తమ వేతనాలు పెంచాలని న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అంగన్‌వాడీలకు మద్దతుగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు హాజరై ప్రసంగించారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు షేక్ సిలార్ మసూద్, నాయకులు సరికొండ వెంకటేశ్వరరాజు, నిర్మల, కవిత, విజయలక్ష్మి, ఏఐటీయూసీ నాయకులు కాసా రాంబాబు, శోభారాణి, వెంకట్, ఉప్పలపాటి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీఎల్ లక్ష్మణ దత్తు జయంతి

విశాలాంధ్ర-మాచర్ల : కేసీపీ సంస్థల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ వెలగపూడి లక్ష్మణ దత్తు 86వ జయంతిని ప్లాంట్ సీనియర్ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్లాంట్‌లోని లక్ష్మణ దత్తు విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సిమెంటును అందించడంతోపాటు, కార్మికుల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి లక్ష్మణ దత్తు అని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులు, ఉద్యోగులు, అభిమానులకు విందు ఏర్పాటుచేసి, ఇటీవల కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన మందాది, తేరాల వారికి ఉచితంగా మందులు, కళ్ళజోళ్లను అందజేశారు. డీజీఎంలు కె.రామకోటేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు శివయ్య, నారాయణ, వెల్ఫేర్ అధికారి వెంకటేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల ఊపిరి గుల్జార్

సంస్మరణ సభలో వక్తలు

విశాలాంధ్ర-వినుకొండ: సమాజ మార్పు కోసం నిరంతరం కృషిచేసిన అభ్యుదయ వాది కామ్రేడ్ గుల్జార్ అని వక్తలు కొనియాడారు. ఇటీవల మృతి చెందిన పట్టణానికి చెందిన ప్రముఖ హేతువాది, ప్రజా ఉద్యమాల ప్రేమికుడు కామ్రేడ్ గుల్జార్ సంస్మరణ సభ బుధవారం ఉదయం వినుకొండ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగింది. రెడ్డి బోయిన ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో రాజ కీయ ప్రజా సంఘాల నేతలు పాల్గొని ప్రసంగిస్తూ సమా జంలో వర్గ దోపిడీ, కులమతాల వ్యత్యాసం, ఆర్థిక సామా జిక అంతరాలు సమూలంగా అంతరించిన నాడే సోష లిస్టు వ్యవస్థ ఆవిర్భవిస్తుందని మనస్ఫూర్తిగా నమ్మి ఆ ఉద్యమాల బాటలో చివరి వరకు కొనసాగిన గుల్జార్ అభినందనీయుడని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ దేశంలో అధికారమే పరమావధిగా భావిస్తున్న మతోన్మాద రాజ కీయ పార్టీలు ప్రజల మధ్య మత వైషమ్యాలు సృష్టిస్తున్నారని, దీంతో ప్రజలు నిస్సహాయుకులుగా వారి ఆగడాలకు బలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేసి మతోన్మాదులను తుద ముట్టించడమే తక్షణ కర్తవ్యం అన్నారు. ఈ తరుణంలో గుల్జారు మృతి ప్రజా ఉద్యమా లకు తీరని లోటని అన్నారు. గుల్జార్ కోరుకునే లౌకిక సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. సభలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీపీఐ సీనియర్ నాయ కులు సంద్రపాటి సైదా మాట్లాడుతూ నిరంతరం ప్రజాభ్యున్నతిని కాంక్షించే గుల్జార్ మృతి అభ్యుదయ భావకులకు తీరని లోటు అన్నారు. పిడిఎం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగే తీవ్రమైన పోరాటాలలో కొందరు ప్రత్యక్షంగానూ మరికొందరు పరోక్షంగాను పాల్గొంటారని కామ్రేడ్ గుల్జారు రెండవకు చెందిన వారని అన్నారు. ప్రజా పోరాటాలకు ఆయన సహకారం మరువలేనిదన్నారు. తన వ్యక్తిగత, కుటుంబ ప్రయోజనాల కన్నా సామాజిక ప్రయోజనాలే ముఖ్యమని భావించి ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన గుల్జార్ నిజాయితీకి నిలువుటద్దమన్నారు. వారి కుటుంబానికి ప్రజలు ప్రజాసంఘాలు బాసటగా నిలుస్తాయన్నారు. ప్రముఖ న్యాయవాది ఎం.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ చార్వాక ఆశ్రమంలోని రామకృష్ణ ద్వారా ప్రభావితమైన గుల్జార్ సమాజంలో మూఢనమ్మకాలను తుదముట్టించే ప్రయత్నం చేయటం అభినందనీయమన్నారు. పేదరికం వెంటాడుతున్న తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశాడని అభినందించారు. పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వినుకొండ పేరయ్య మాట్లా డుతూ గుల్జార్ ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచాడని కొనియాడారు. అనారోగ్యంతో ఆయన మృతి చెందటం తీవ్రంగా కలచివేస్తుందన్నారు. ఆర్థికంగా చితికిపోయిన ఆయన కుటుంబానికి ప్రజా సంఘాలు, సన్నిహితులు, స్నేహితులు ముందుకు వచ్చి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. పాలడుగు చైతన్య మాట్లాడుతూ గుల్జార్ తాను నమ్మిన సిద్ధాంతానికే కట్టుబడి పని చేశారన్నారు. సీనియర్ జర్నలిస్ట్ పఠాన్ గౌస్ ఖాన్ మాట్లాడుతూ దుష్ట సమాజం మార్పు కోసం తాను నమ్ముకున్న అభ్యుదయ బాటను చివరి వరకు కొనసాగించిన గుల్జార్ నేటితరం నాయకులకు ఆదర్శమన్నారు. విప్లవాల పురిటి గడ్డలో పుట్టి, ప్రజా ఉద్యమాలకు తన వంతు ఊపిరి పోసిన గుల్జార్ మృతి అభ్యుదయవాదులకు, కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఈ సభలో టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ నాయకులు షేక్ ఇస్మాయిల్, ప్రజా సంఘాల నాయకులు కోటా నాయక్, షేక్ సుభాని, మధు, కొండలు, సిపిఎం నాయకులు కే హనుమంత రెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వివిధ ప్రజా సంఘాలు, అభిమానులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-క్రోసూరు : ప్రభుత్వం ఆదేశాలతో పాటు బాలింతలు, గర్భిణీల కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్‌వాడీల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించా లని క్రోసూరు మండల సీపీఐ కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన క్రోసూరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద గత 16 రోజులుగా అంగన్‌వాడీలు కనీస వేతనాలు రూ.26 వేలతో పాటు వివిధ అంశాలపై నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు జయప్రదం కావాలని కోరుతూ సీపీఐ బృందం వారికి సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, సర్వీసులో ఉండగా చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ బీమా ఇవ్వాలని, వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచి గ్యాస్ ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్‌లో నిబంధనలు రూపొందించాలని ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ముక్కుపచ్చలారని పసిబిడ్డలు, బాలింతలు, గర్భిణీల కోసం సేవలందిస్తూ అర్ధాకలితో జీవితాన్ని గడుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణ కోసం కుటుంబాల్ని త్యాగం చేసి ప్రభుత్వం ఆదేశాల మేరకు పనిచేస్తున్న అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం చేయడంలో ప్రభుత్వం ఉదాసీనతగా వ్యవహరించటం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కంచి పెద్దబ్బాయి, పాండు యాదగిరి, నాగరాజు, రవి, నాగేశ్వరరావు, వెంకట్ పాల్గొన్నారు.

భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-గురజాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 31వ తేదీ నుంచి అమల్లోకి తెచ్చిన భూ హక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కొంతమంది న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రీలే ధీక్షలో పాల్గొన్న న్యాయవాదులు మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు నష్టం కలిగే చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరాహార దీక్షలో న్యాయవాదులు షేక్ జానీ భాష, జ్ఞాన సుందరి, సైదా తదితరులు పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న న్యాయవాదులకు బార్ అసోసియేషన్ సభ్యులు ప్రభుదాస్, చల్లా రామిరెడ్డి, అనంతరామయ్య, చెన్నకేశవరావు, కొంగర హరి సత్యనారాయణ, కేవీ నాగార్జున, చీతిరాల కోటేశ్వరరావు తదితరులు సంఘీభావాన్ని తెలియజేశారు.

క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గురజాల : రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యాలు మెరుగుపరిచేందుకు నిర్వహిస్తున్న అడుదాం ఆంధ్ర కార్యక్ర మం గురజాల పట్టణంలోని వైష్ణవి జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా శ్రీ పాతపాటేశ్వరి అమ్మవారి తిరుణాల సందర్భంగా ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే మహేష్ రెడ్డికి దేవాదాయ ఈవో, ఆలయ చైర్మన్ ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక వైష్ణవి కళాశాలలో అడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారం భించిన ఎమ్మెల్యే కాసు మహేష్ మాట్లాడుతూ యువత ప్రతిఒక్కరూ ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా యువత రానున్న రోజుల్లో క్రీడారంగంలో తమ నైపుణ్యాలను గుర్తించడానికి తోడ్పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాలు వీరారెడ్డి, చైర్‌పర్సన్ బడేజాని, మైనార్టీ నాయకుడు నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం విధానంపై అవగాహన

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానంపై గ్రామస్థులకు అవ గాహన కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ జి.అంకారావు మాట్లా డుతూ ఓటర్లు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రలోభాలకు గురి కాకుండా తమకు ఇష్టమైన అభ్యర్థికి ఓటు వేయాలని సూచించారు. ఓటర్లు ప్రలోభాలకు గురి చేసిన వారిపై, భయభ్రాంతులకు గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. అనంతరం ఈవీఎం ద్వారా ఓటు హక్కు వినియోగంపై గ్రామస్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం వెంకట్రావు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

బోర్లు వేసుకుని ఏడాదైనా కనెక్షన్ ఇవ్వలేదు

విశాలాంధ్ర-శావల్యాపురం : పంట పొలాల్లోని విద్యుత్ మోటార్ల కోసం విద్యుత్ స్థంబాలు వేయించుకొని ఏడాది గడుస్తున్నా విద్యుత్ అధికారులు కనెక్షన్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో స్థంబాలకు వేసిన కరెంటు తీగలు చోరీకి గురై నష్టపోయామని మండలంలోని గంటవారిపాలెం గ్రామానికి చెందిన రైతులు బుధవారం తమ ఆవేదన వ్యక్తం చేశారు. గంటవారిపాలేంకు చెందిన మాదినేని వెంకటేశ్వర్లు, దోమా చెన్నయ్య, కాపు శ్రీనివాసరావు, మాదినేని వెంకటరామయ్య, బ్రహ్మయ్య అను రైతులు వెల్లలచెరువు వెళ్ళే మార్గంలోని పొలాలలో ఏడాది క్రితం బోర్లు వేయించుకొని రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కోసం డీడీలు చెల్లించారు. అప్పుడు శావల్యాపురం సబ్‌స్టేషన్ ఏఈగా పనిచేస్తున్న నటరాజ్ రైతుల పొలాల దాకా కరెంట్ స్థంబాలు వేయించి కరెంట్ తీగలను అమర్చారు. కరెంట్ కనెక్షన్ ఇచ్చే సమయానికి ఆయన బదిలీ కావడంతో రైతులు కొత్తగా వచ్చిన ఏఈ గాంధీబాబును కలిసి విషయాన్ని తెలియజేశారు. తాను పరిశీలించి కనెక్షన్ ఇస్తానని చెప్పడంతో రైతులు పలుమార్లు ఆయన్ని కలిశారు. కొంతకాలం తరువాత విద్యుత్ లైన్ వేసింది నటరాజ్ కదా కనెక్షన్ కూడా ఆయనే ఇస్తాడు ఆయన్నే అడగండంటూ ఏఈ గాంధీబాబు చెప్పడంతో రైతులు నివ్వెరబోయారు. ఆయన బదిలీ అయ్యాక ఇక్కడికొచ్చి విద్యుత్ కనెక్షన్ ఎలా ఇస్తాడని రైతులు ప్రశ్నించినా లాభం లేకుండా పోయింది. దాంతో రైతులకు ఏంచేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇంతలో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ స్థంబాలకు అమర్చిన కరెంట్ తీగలను చోరీ చేయడంతో విద్యుత్ అధికారులు కనెక్షన్ ఇవ్వకపోవడంతో తీగలు చోరీకి గురయ్యాయని రైతులు వాపోయారు. విద్యుత్ ఏఈని కలసి ఫిర్యాదు చేయగా మరోసారి డీడీలు చెల్లిస్తే గంటవారిపాలెం లోని సబ్ స్టేషన్ నుంచి కరెంట్ కనెక్షన్ ఇస్తామని చెపుతున్నారని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

CHANGE OF NAME

I, **PALLE VARSHA (Old name)** resident of D.No.11-3-147, 29th Ward, Macherla, Pincode: 522426, Guntur District, A.P. Here by declare that i have changed my name as **PALLE LAKSHMI (NEW NAME) W/o. PALLE PARAMESWARA REDDY**

అంగన్‌వాడీల సమ్మె ఉధృతం

విశాలాంధ్ర-పర్చూరు: అంగన్‌వాడీలు డిమాం డ్లను అమలు చేయాలని ప్రభుత్వంపై సమ్మెకు దిగారు. దానిలో భాగంగా బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తంచేశారు. అంగన్‌వాడీలు, హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీలకు జీతాలు పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించాలని, గ్రాట్యూటీను అమలు చేయాలని నినాదాలు చేశారు. ప్రజాసంఘాలు మద్దతు తెలిపారు.

ఉద్యోగులకు భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-పర్చూరు: విద్యాశాఖలోని సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం భద్రత కల్పించాలని హిందీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్య క్షులు సిహెచ్ హనుమంతరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సమాన పనికి సమా న వేతనం చెల్లించాలని, జీపీఎఫ్, ఈఎస్ఐ పథకా లను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, వారిని క్రమబద్ధీకరించాలని కోరారు. జిల్లా, మండలాల యూనియన్ ప్రతినిధులు వారికి సంఘీభావం తెలిపారు.

సుభా ఎంటర్‌ప్రైజెస్ షాపు ప్రారంభం

విశాలాంధ్ర-అద్దంకి; కొరిశపాడు మండలం బొడ్డువానిపాలెంలో నూత నంగా ఏర్పాటు చేసిన సుభా ఎంటర్ ప్రైజెస్ షాపు ను బుధవారం నియోజక వర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు నేరెళ్ళ సుబ్బయ్య, అద్దంకి పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

విశాలాంధ్ర-అద్దంకి; బొమ్మనంపాడు గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ సహాయకుడు అద్దంకి బ్రహ్మయ్య మంగళవారం రోడ్డు ప్రమాదంలో మరణించగా బుధవారం ఎమ్మెల్యే రవికుమార్ బ్రహ్మయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బొమ్మనంపాడు గ్రామానికి చెందిన కాకుమాను శ్రీనివాసరావు ఇటీవల మృతిచెందగా వారి నివాసానికి వెళ్ళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఆర్ద్ర నక్షత్ర మహోత్సవం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : శివ ముక్కోటి పర్వదినం సందర్భంగా ఆర్ద్ర నక్షత్ర మహోత్సవం లను చీరాల లోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం లోనూ, పేరాల లోని శ్రీ పునుగు రామ లింగేశ్వర మల్లేశ్వర స్వామి దేవస్థానం లోనూ అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 21 పూజా ద్రవ్యాలతో స్వామి వారికి అభిషేక పూజలు అర్చక స్వాములు భాస్కర శర్మ, దివాకర శర్మ, నగేష్ కుమార్ లు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పేరాలలో వేకువజామున స్వామి వారికి చేసిన అన్నాభిషేకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఉత్తర ద్వార దర్శనం కల్పించి అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. చీరాల గ్రూప్ దేవాలయాల ఈఓ జీ వీ ఎల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బియ్యం వితరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ఎస్ ఆర్ అండ్ పీ ఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యుడు పచ్చి పులుసు వెంకటస్వామి పుట్టినరోజు సందర్భంగా అందించిన ఆర్థిక సహకారంతో కోటయ్య అనాధ వృద్ధా శ్రమానికి బస్తా బియ్యం, చైతన్య మనో వికాస పునరావాస కేంద్రం నకు బస్తా బియ్యం అందించారు. ఈ కార్యక్ర మంలో అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, దేగల తిరు పతిరావు, చారుగుళ్ళ ప్రసాద్, చింతా రమేష్, దండా నారాయణరావు, పూర్ణ చంద్రరావు, చలపతి, సుబ్బారావు, ఉస్మాన్, దరియా సాహెబ్, నాగేశ్వరరావు, నారాయణమూర్తి, జానకిరామయ్య, కృష్ణ, వాకింగ్ సభ్యులు,ఆశ్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్ర వ్యాప్తం గా జరుగుతున్న ఆడు దాం ఆంధ్ర కార్యక్ర మంలో భాగంగా చీరాల నియోజకవర్గంలోని దేవాంగపురిలోని బీ వీ అండ్ బీ ఎన్ హైస్కూల్, వేటపాలెం బీ బీ హెచ్ కాలేజీ లలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత, వైకాపా నాయకులు పోతుల సురేష్ పాల్గొన్నారు. క్రీడా పోటీలలో బ్యాటింగ్, బౌలింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వెంకటరావు, ఫిజికల్ డైరెక్టర్ మురళి, బీబిహెచ్ ప్రిన్సిపాల్ పి బాల సుబ్రమణ్యం, ఎంపిడిఓ కె నేతాజీ, ఈఓ పీ ఆర్ అండ్ ఆర్ డీ బండారు మురళీ బాపూజీ, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా గణపతి హోమం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : గత 41 రోజులుగా స్థానిక రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న అయ్యప్పల సద్ది కార్యక్రమం మంగళవారంతో ముగిసింది బుధవారం ఆలయ ప్రాంగణంలో కమిటీ అధ్యక్షుడు కందుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గణపతి హెూమాన్ని కనుమూల పండుగగా నిర్వహించారు రుత్వికులు ఉదయాన్నే యాగాది క్రతువులు నిర్వహించి విశేష పూజలు చేశారు అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ ఉపాధ్యక్షులు నాగుల పున్నారావు బెల్లంకొండ ముక్తేశ్వరరావు పెరం ఉమామహేశ్వరరావు ఉయ్యూరు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఓటరు దరఖాస్తుల విచారణ గడువు పొడిగింపు: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా షెడ్యూల్ పొడిగిస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ప్రకటించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం ఆయన సమావేశం అయ్యారు. ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలను ఎన్నికల కమిషన్ పరిగణనలోకి తీసుకుని జనవరి 12వ తేదీ వరకు దరఖాస్తుల విచారణ గడువు పొడిగించిందని కలెక్టర్ చెప్పారు. ఓటర్ల జాబితా ప్రచురణకు తుది విచారణ గడువు జనవరి 17 తేదీతో ముగుస్తుందన్నారు. కొన్ని జిల్లాల్లో అధికంగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నందున జనవరి 5వ తేదీన ముద్రించాల్సిన ఓటర్ల తుది జాబితా గడువును ఎన్నికల కమిషన్ పొడిగించిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జనవరి 22 వ తేదీన ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితాను ముద్రించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 9వ తేదీ నాటికి బాపట్ల జిల్లాలో 1,82,707 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇప్పటివరకు 1,53,968 దరఖాస్తులు పరిష్కరించగా, 457 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, 28,282 దరఖాస్తులు తిరస్కరించినట్లు వివరించారు. కేవలం 0.25 శాతమే మన జిల్లాలో పెండింగ్ దరఖాస్తులు ఉన్నాయన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఫారం-7 దరఖాస్తులు చేసిన 46 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని కలెక్టర్ రంజిత్ బాషా స్పష్టం చేశారు. వారందరినీ అరెస్టు చేసి చార్జిషీట్ ఫైల్ చేశామన్నారు. పొరపాట్లు, తప్పులు లేకుండా పారదర్శకంగా ఓటర్ల విచారణ కొనసాగుతుందన్నారు. పర్చూరు నియోజకవర్గంలో మృతులైన వారిని ఓటర్ల జాబితాలో నుంచి తొలగించాలంటూ 22,870 దరఖాస్తులు నమోదయ్యాయన్నారు. అందులో 10,468 దరఖాస్తులు పరిష్కరించామని, 12,384 తిరస్కరించామని, మిగిలిన 18 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. పోలీసులు, అధికారుల సమక్షంలో విచారణ జరుగుతోందన్నారు. ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు రాత్రి, పగలు పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలను అనుసరించి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ రావు ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, బిజెపి నాయకులు రామకృష్ణ, బి.ఎస్.పి. నాయకులు కె. కోటేశ్వరరావు, వైసిపి నాయకులు ఐ మాల్యాద్రి, టిడిపి నాయకులు షేక్ మహమ్మద్ గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - బల్లికురవ : అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్య లను పరిష్కరించేందుకు కృషి చేయాలని అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పానేం హానిమిరెడ్డి అన్నారు.బుధవారం అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా బల్లికురవ మండలానికి విచ్చేసిన పానేం హనిమిరెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు.అంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా అధికారులు పూలమాలలు పూల బొకేలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన తన వద్దకొస్తే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఇటీవల కృష్ణ వర్షాలకు కొన్ని గ్రామాలలో విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని ప్రజలు వారి సమస్యలు తెలిపారని తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు నూతన విద్యుత్ స్తంభాలను వెయ్యాలని విద్యుత్ శాఖ ఆదేశించారు.ఈ సందర్భంగా అంగన్వా డీలు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.అనంతరం గ్రామాల వారీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై వి భద్రారెడ్డి, తాసిల్దార్ రవిబాబు,ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతురావు,ఏపీఎం సురేంద్రబాబు, ఏపీవో బాలకృష్ణ నాయక్,ఏవో కుమారి, నాయకులు బాపట్ల పార్లమెంట్ యూత్ అధ్యక్షులు కల్లి ఆంజనేయ ప్రసాద్ రెడ్డి,ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి,మాజీ ఎంపీపీ గుర్రం రంగారావు సర్పంచులు ఏల్చూరి శివ పార్వతి హరిబాబు,పసల అంజలి నాగేశ్వరరావు, బండారు వెంకాయమ్మ గురవయ్య,ఇప్పల అయ్యప్ప రెడ్డి,తన్నీరు లేపాక్షి విష్ణు,కొమ్మినేనివారిపాలెం సొసైటీ అధ్యక్షులు దరిశి రామకృష్ణయ్య,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీను,మంచల శ్రీనివాస్ రెడ్డి,కక్కెర సత్యనారాయణ,కే శంకర్ రెడ్డి,జి సీతారెడ్డి,ఏల్చూరి రవీంద్రబాబు,పూరేటి వెంకటనారాయణ,శంకరు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - యద్దనపూడి : పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఏలూరి క్యాంపు కార్యాలయంలో అనంతవరం గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల ఊబిలో కోల్పోయిందని , ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల సమర్థవంతవమైన నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కరే అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఓటమి భయంతో టిడిపి సానుభూతి పరుల ఓట్లను తొలగిస్తూ, అక్రమ మార్గంలో గెలవాలని చూస్తున్నదని అన్నారు. ఫారం 7 పెట్టిన ఏ ఒక్క ఓటును వదిలే ప్రసక్తే లేదని గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి, పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుదే తారకరామారావు, కొరటాల వంశీకృష్ణ, నిమ్మల సాంబశివరావు పెరవల్లి వెంకట్రావు నాయకులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యూలా లారెన్స్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : చిన్ననాటి నుండే పిల్లలకు సండే స్కూల్ ద్వారా దేవుని మాటలను తెలియజేస్తూ మంచి మార్గంలో నడవడానికి కృషిసండే స్కూల్ సూపరెంటెంట్ బ్యూల లారెన్స్ ను అభినందిస్తున్నామని చీరాల మండల తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, డాక్టర్ ఐ బాబురావులు అన్నారు. సెయింట్ మార్క్స్ బ్రాంచ్ చర్చ్ పేరాల సండే స్కూల్ సుపర్నిడెంట్ బ్యూలా లారెన్స్ ఆధ్వర్యంలో ఘనంగా సండే స్కూల్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీరాల మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు, డాక్టర్ ఐ బాబురావు యడం రవిశంకర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాలుడు నడవ వలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైన దాని నుండి తొలగిపోడు అన్న బైబిల్ మాటలు నేడు చిన్నారులకు ఎంతో అవసరమని అన్నారు.పిల్లలను సన్మార్గంలో నడిపేందుకు చిన్ననాటి నుంచే మంచి నడవడికను పిల్లలకు నేర్పాలన్నారు.తదనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు బ్యూలా లారెన్స్ ఆధ్వర్యంలో శాలువా కప్పి,పూలమాలలు వేసి ఘనం గా సత్కరించి, చిన్నారులు జనవరి మాసం మొదలుకొని డిసెంబర్ వరకు సండే స్కూల్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సెయింట్ మార్క్స్ సెయింటినరీ లూథరన్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ కె జోసఫ్ కెరీ,పిసిసి చైర్మన్ డి అశోక్ కుమార్, ట్రెజరర్ పి ఆనంద్ బాబు,కో ఆప్షన్ నెంబర్ డి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గత కొద్ది రోజులుగా జరుగుతున్న సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల ధర్నా కార్యక్రమంలో బుధవారం బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ పాల్గొని మాట్లాడుతూ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు సమ్మతమైనవని, ప్రభుత్వాధికారులు వెంటనే స్పందించి వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలన్నారు. గౌరవ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనం కల్పించాలన్నారు. సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులందరు తమ సమస్యలను పరిష్కరించుకొనేందుకు న్యాయపోరాటం చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బాపట్ల బార్ అసోసియేషన్ కార్యదర్శి ఇమ్మడిశెట్టి సురేష్, న్యాయవాదులు బెజ్జం వెంకటేశ్వర్లు, లేళ్ళను శ్రీనివాసరావు, తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంహెచ్‌పీఎస్ నియోజకవర్గ కమిటీ నియామకం

విశాలాంధ్ర-మంగళగిరి : మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి(ఎంహెచ్‌పీఎస్) మంగళగిరి నియోజకవర్గ కమిటీని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఫారూక్ షిబ్లీ, షేక్ అక్రమ్‌లు నియమించారు. బుధవారం నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంహెచ్‌పీఎస్ నియోజకవర్గ కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా ఎస్‌కే అల్తాఫ్, అధ్యక్షునిగా ఎస్‌కే హనీఫ్ షా ఖాద్రి, ఉపాధ్యక్షులుగా సయ్యద్ రసూల్, ఎస్‌కే బాజి, జనరల్ సెక్రటరీగా హజ్రత్ అలీ, సెక్రటరీగా ఎస్‌కే ఇమామ్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీలుగా ఎస్‌కే ఖాజా మొహిద్దీన్, ఎస్‌కే లాల్ అహ్మద్, కోశాధికారిగా ఎస్‌కే అక్బర్ భాషా, ఈసీ మెంబర్లుగా ఎస్‌కే యాసిన్, ఎస్‌కే భాషా, ఎస్‌కే షరీఫ్, ఎస్‌కే ఆరిఫ్ పాషాలను నియమించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఫారూక్ షిబ్లీ మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి అక్రమ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీన నగరంలోని ఈద్గా ఫంక్షన్ హాల్ ఆవరణలో ముస్లిం మైనార్టీల రాజకీయ చైతన్య సదస్సు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా హుస్సేన్ అహ్మద్, రాష్ట్ర సలహాదారు ఎస్‌కే షాహీద్ పాల్గొన్నారు.

విలేకరులపై దౌర్జన్యం తగదు

విశాలాంధ్ర-గురజాల: సమాజంలో జరుగుతున్న సంఘటనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ సమాజంలో నాలుగో స్తంభంగా ఉంటున్న విలేకరులపై రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు దౌర్జన్యం చేయడం సబబు కాదని గురజాల మండల ప్రెస్ క్లబ్ అధ్య క్షుడు షేక్ సైదా అన్నారు. మంగళవారం రాత్రి సమయంలో పట్టణంలో శ్రీ పాతపాటేశ్వరి అమ్మవారి తిరుణాల ఉత్సవాలలో భాగంగా పాట కచేరీలు ఏర్పాటు చేస్తుంటారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక వీఎంఏఎస్ క్లబ్ ఎదురుగా టిడిపి నేతలు ఏర్పాటు చేసిన పాట కచేరి వద్ద టిడిపి, వైసిపి నేతల మధ్య చెలరేగిన ఫ్లెక్సీ వివాదంలో కొంతమంది మీడియా, పత్రికా విలేకరులు తమ వృత్తిలో భాగంగా ఆ సంఘటనను చిత్రీకరిస్తున్న సమ యంలో కొంతమంది వ్యక్తులు విలేకరులపై దాడి చేసి తమ సెల్ ఫోన్లు లాక్కొని కర్రలతో స్వైరవిహారం చేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులు అలరాజు, సుబ్రహ్మణ్యం, జంపుల శ్రీనివాసరావు, గుదే లక్ష్మీనారాయణ, బాబు, బాలకృష్ణ రెడ్డి, నాగుల్ మీరా, ఏచూరి మణి, భాస్కర్, వివిధ పత్రికల విలేకరులు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తుకు టీడీపీని గెలిపిద్దాం: వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించు కుని బంగారు భవిష్యత్తును నిర్మించుకుందామని నియోజవకవర్గ టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట,భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమ లో భాగంగా గురువారం బాపట్ల మండలంలోని పూండ్ల గ్రామంలో మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో వైసిపీ అరాచక పాలనకు ఓటు తో బుద్ది చెప్పాలన్నారు. ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాలలో దోపిడీ చేసిందన్నారు. వైసిపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఒక్క పంట కాల్వలు కూడా బాగు చేయలేదన్నారు.అదే విధంగా గ్రామాలలో కనీసం త్రాగు నీరు సౌకర్యం కల్పించలేదని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు.ఆడ బిడ్డ నిధి కింద మహిళలకు ప్రతి నెల రు.1500 ఇస్తామని తెలిపారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను వారికి అందజేసి తనని ఆశీర్వాదించాలని కోరారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాలనాయుడు జ్ఞాపకార్థం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కామ్రేడ్ ముత్తిరెడ్డి బాలనా యుడు జ్ఞాపకార్థం క్యాలండ ర్‌ను బుధవారం ముఠా వర్కర్స్ ఆధ్వర్యంలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ మాట్లాడుతూ బాలనాయుడు తాను నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఐ, ఏఐటీయూసీగా పోరాడి అనేక విజయాలను సాధించారని తెలిపారు. ది బాపట్ల కిరాణా సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకులు ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘాల నాయకుడిగా సిపిఐ పార్టీ పిలుపులను అనుసరిస్తూ అనేక సమస్యలను ప్రజల కోసం కార్మికుల కొరకు పోరాటాలలో ఉన్న నాయకుడు బాలనాయుడి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, కౌలు రైతు పట్ల అనుసరిస్తున్న విధానాలను నిత్యం ప్రజల కొరకు నివేసన స్థలాలు అధిక ధరలకు వ్యతిరేకంగా నిరసన తెలుపిన నాయకులన్నారు. బాలనాయుడు మిగిల్చిన పోరాటాలకు కార్మికులందరూ ముందుండి నడిపించటమే బాలనాయుడికి ఘన నివాళులు అర్పించినట్లు అవు తుందని భాగ్యశ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఠామేస్త్రి ముత్తిరెడ్డి శ్రీనివాస రావు, ఏఐటీయూసీ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ఏసురత్నం, జాన్సన్, కీర్తి మురళి, పి శ్రీను, రామాంజనేయులు పమిడిపోయిన, మామిడి బత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - నిజాంపట్నం : అధ్యయనం, అధ్యాపనం సామా జిక స్పృహ అనే నినాదాలతో ఉపా ధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ ఎప్పుడు కృషి చేస్తుందని ఎంఈఓ కె.హరిబాబు అన్నారు.బుధవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో యూటీఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్, అధ్యాపక దర్శిని లను ఎంఈఓ ఆవిష్కరించి మాట్లాడారు.ఉపాధ్యాయ పక్షపాతిగా మాత్రమే కాకుండా విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని యూటీఎఫ్ 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో రూపొందించబడిన 10వ తరగతి మాదిరి ప్రశ్నా పత్రాల ద్వారా విద్యార్థులకు కూడా ఎంతగానో ఉపయోగకరమైన మెటీరియల్ ను తయారు చేస్తూ ఉందని చెప్పారు.ఇటు ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను పెంపొందించడం కోసం యూటీఎఫ్ కృషి చేస్తుందని ఆయన కొనియాడారు. యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య, నిజాంపట్నం మండల అధ్యక్షులు కె.రాజేష్ , ప్రధానకార్యదర్శి సిహెచ్ గణేష్ రావు, జిల్లా కౌన్సిలర్ నరేష్, ఉపాధ్యాయులు ఉమా, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకూ న్యాయం : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి కార్యకర్తకూ న్యాయం చేస్తామని మాజీమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పార్టీ విజయానికి అందరు కలసికట్టుగా కృషి చేస్తే గెలుపుతీరాలకు సునాయాసంగా చేరుకుంటామని పిలుపునిచ్చారు. చిలకలూరిపేట క్యాంపు కార్యాలయంలో చిలకలూరిపేట గ్రామీణ, యడ్లపాడు, నాదెండ్ల మండలాల క్లస్టర్ ఇన్‌ఛార్జులు, టీడీఈ నాయకులతో ప్రత్తిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లి తెదేపా మేనిఫెస్టోలోని అంశాలు వివరించాలని సూచించారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

నేడు సీపీఐ జిల్లా స్థాయి వర్క్‌షాప్

విశాలాంధ్ర - బాపట్ల : సీపీఐ జిల్లా స్థాయి వర్క్‌షాప్ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోషియేషన్ భవన్‌లో జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. బుధవారం సింగరకొండ మీడియాతో మాట్లాడుతూ గురువారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని శృంగారపురంలో ఉన్న సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. పార్టీ కార్యాలయం నుండి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ హాల్ వరకు ర్యాలీగా వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ఓబులేష్ పలువురు వక్తలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని పార్టీ శాఖా కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు హాజరై వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలని సింగరకొండ కోరారు.

అంగన్వాడి సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-అద్దంకి; అంగన్వాడి కార్యకర్తల సమస్యలను ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి వీలైనంత త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి వారికి భరోసా కల్పించారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు అంగన్వాడి వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారానికి 16వ రోజుకు చేరుకుంది. రహదారుల అతిథిగృహం వద్ద హనిమిరెడ్డిని కలసి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు చొరవచూపాలని అంగన్వాడి కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేనూ పేదరికం నుంచి వచ్చిన వాడినేనని చిన్న చిన్న జీతాల వల్ల కుటుంబ పోషణ ఎలా ఉంటుందో తనకు తెలుసునన్నారు. మీసమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారన్నారు. నేను కొత్తగా వచ్చానని, ఆడపడు చులకు అండగా ఉండి మీ బాధల్ని పంచుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు హనిమిరెడ్డి భోజన సదుపాయం కల్పించారు.

సమస్యలు పరిష్కరించాలని ఎంపీకి వినతి

విశాలాంధ్ర - రేపల్లె : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మొక్కవోని దీక్షతో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం 16వ రోజుకు చేరుకుంది. సమ్మె లో బాగంగా రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు ఎంపి (రాజ్య సభ సభ్యులు) మోపిదేవి వెంకటరమణరావు బుధవారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అంగన్వాడీలు తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ ఇప్పటికే పలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అంగీకరించిం దని మిగిలిన సమస్యలను కూడా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి తన వంతు కృషి చేయనున్నట్లు రమణారావు తెలిపారు. తొలుత తాలూకా కార్యాలయం వద్ద గల నిరవధిక సమ్మె శిబిరం వద్ద నుంచి అంగన్వాడీలు ఎఐటియుసి నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభంమైన ప్రదర్శన నెహ్రూవిగ్రహం మీదుగా మున్సిపల్ కార్యాలయం, పద్మావతి థియేటర్, రాజ్యలక్ష్మి థియేటర్, ఉప్పూడీ రోడ్డు నుంచి ఎంపి కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కన్వీనర్ జి. నాగమల్లేశ్వరమ్మ, వై. కనకదుర్గ, వరలక్ష్మి, అనిత, స్వప్న, భవానీ, ప్రమీల, కామేశ్వరమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర - రేపల్లె : నియోజకవర్గ పాస్టర్స్ ఫెలో షిప్ నూతన కార్యవర్గం ఎంపిక చేసినట్లు కార్యదర్శి కొండమూరి శామ్యూల్ తెలిపారు. గ్లోరియస్ మినిస్ట్రీస్ దైవసేవకులు పాస్టర్ వినయ్ మాథ్యూస్ ద్వారా సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సమాజం అందరూ ఐకమత్యంతో ఉండాలని సూచించారు. కమిటీ అధ్యక్షుడుగా పాస్టర్ కొండేటి వెంకిటేశ్వరరావు ఉపాధ్యక్షులు గా చినిగే సురేష్ బాబు జాయింట్ సెక్రెటరీ పేకలా షారోన్ రాజు, ట్రెజరర్ వక్కపట్ల దినేష్ ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కొంగల ఇమ్మానుయేల్ , మేడా జాన్ బాబు, గుజ్జర్లమూడి సంపత్ కుమార్ ప్రతాప్, ఆలా మోషే, లీగల్ అడ్వైజర్ దారా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరుద్రోత్సవం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : శివ ముక్కోటిని పురస్క రించుకొని మండల పరిధిలోని శైవక్షేత్రా లు భక్తులతో కిటకి ట లాడాయి తెల్లవా రుజాము నుండే ఆలయాలకు భక్తులు పోటెత్తారు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని భక్తులు ఆనంద పరవశ్యంలో మునిగిపోయారు స్థానిక బాలా త్రిపుర సుందరి సమేత బాలకోటేశ్వర స్వామి దేవస్థానం గుళ్ళ పల్లి గంగాంబికా సమేత ఆనందీశ్వర స్వామి దేవస్థానాలలో స్వామివారికి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అన్నాభిషేకాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పటిష్ట ఏర్పాటు చేశారు గంగాం బికా సమేత స్వామి దేవస్థానంలో భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు

4న పోలీసు వాహనాల పాత సామాన్లు వేలం

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న పోలీస్ వాహనా లకు సంబంధించిన పాత సామానులను జనవరి 4వ తేదీన వేలంపాట నిర్వహించనున్నట్లు జిల్లా మోటారు తనిఖీ అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.4వ తేదీన ఉదయం 10 గంటలకు బాపట్ల డీఎస్పీ కార్యాలయం ప్రక్కన ఉన్న యంటీ విభాగంలో వేలంపాట జరుగుతుందన్నారు. ఆసక్తి యున్న వారు వేలంలో పాల్గొనాలని తెలిపారు. పూర్తి వివరములపై వి.బాలకో టేశ్వరరావు సెల్ నెంబర్ 9030107879 ను సంప్రదించాలన్నారు.